చైనా యాత్రికుడు

# ఫాహియాన్

## భారతదేశయాత్ర



ఆంగ్లానువాదం

సామ్యూల్ బీల్

తెలుగు అనువాదం

శ్రీ మోక్షానంద

చైనా యాత్రికుడు

# ఫాహియాన్

## భారతదేశయాత్ర

ఫాహియాన్ ఛాంగన్[1] (Tchang'an) లో నివసించినపుడు అసమగ్రంగా ఉన్న శిక్షణానియమాలను[2] చూసి బాధపడ్డాడు. అందువలన అతడు హంగ్ ఛి యొక్క రెండవ సంవత్సరంలో చక్రాకారపు గుర్తు కి హే[3] లో ఉన్నపుడు వుయ్ కింగ్ (Hwui King), తావో చింగ్ (Tao ching), వుయ్ యింగ్ (Hwui Ying), వుయ్ వు (Hwui wu) లతో కలిసి నియమాలయొక్క సమగ్రప్రతిని సంపాదించటానికి భారతదేశానికి వెళ్లటానికి నిశ్చయించాడు.

ఛాంగన్ నుండి బయలుదేరిన తర్వాత వారు మొట్టమొదట లుంగ్ పర్వతాలను దాటి కన్‌క్వీ[4] (Kon Kwei) రాజకుమారుని దేశానికి చేరుకుని అక్కడ వర్షావాసం[5] చేశారు. తర్వాత వారు ముందుకు పోయి నియు టన్[6] రాజకుమారుని దేశాన్ని చేరుకున్నారు. ఆ తర్వాత యాంగ్ లౌ కొండలను దాటి సరిహద్దులలోగల గొప్ప స్థావరం ఛాంగ్ యే[7] ను చేరుకున్నారు. ఈ ప్రాంతంలోని దారులు యాత్రికులకు క్షేమంగా లేవు. ఆ దేశపు రాకుమారుడు[8] వారిని అక్కడ కొంతకాలం ఉండమని, తానే వారికి ఆతిథ్యం ఇస్తానని (దానపతిగా ఉంటానని) అన్నాడు. ఇక్కడ వారు వుయ్‌కన్, సంగ్‌చౌ, పొ వన్, సంగ్ కింగ్‌లను కలుసుకొని అందరి లక్ష్యం ఒకటే అయినందుకు సంతోషించారు. వారంతా కలిసి అక్కడ వర్షాకాలం[9] గడిపారు.

వర్షాకాలం తర్వాత వారు మళ్లీ బయలుదేరి తున్‌వంగ్[10] అనే చోటికి చేరుకుని, అక్కడ తూర్పు, పడమరలకు ఎనుబది లీల పొడవున, ఉత్తర, పశ్చిమాలకు అందులో సగం కొలతలతోనూ ఉన్న కోటగోడలను చూశారు. అక్కడ ఒక నెలకన్నా కొంత ఎక్కువ కాలం ఉన్న తర్వాత ఫాహియాన్ తన అనుచరులతో ఇతరులకన్న ముందుగా బయలుదేరి పోవటానికి ఏర్పాట్లు చేసుకోవటం వలన వారు మరలా విడిపోయారు. లీ హౌ అనే పేరుగల మిలిటరీ పాలకుడు వారు ఎడారిని (గోబీ ఎడారి) దాటడానికి అవసరమైన అన్నిటిని సమకూర్చాడు. ఈ ఎడారిలో చాలా దయ్యాలు ఉన్నాయి. ఇక్కడ ప్రయాణించేటపుడు సిరొక్కొ గాలులు ఎదురైతే మరణం తప్పదు. పక్షులు, జంతువులు కనిపించవు. కనుచూపు ఆనినంతమేరా ఎడారిని దాటే ప్రయత్నంలో ప్రాణాలను కోల్పోయినవారి తెల్లటి ఎముకలతో నిండి ఉంది. ఏడురోజుల ప్రయాణంలో పదిహేనువందల లీ[11] ల దూరాన్ని దాటి వారు షన్-షన్[12] రాజ్యాన్ని చేరుకున్నారు.

---

1. షన్సె ప్రావిన్స్‌యొక్క పూర్వపు రాజధాని. దీనినిప్పుడు సె - గన్ అని పిలుస్తున్నారు.
2. అనగా i). సుత్త, ii). వినయ, iii). అభిధమ్మ అనే మూడు పిటకాల్లో రెండవదియైన వినయపిటక.
3. ఇక్కడ పొరపాటు వలన ఒక సంవత్సరం తేడా వచ్చింది. అది చక్రాకారపు గుర్తు కాంగ్ జె (క్రీ.శ. 400 - 1) అని ఉండాలి.
4. ఇది ఆ దేశాన్ని పాలించే రాకుమారుని పేరు. ఆ స్థలాన్ని యాన్ ఛీన్ అంటారు.
5. బుద్ధుడు వర్షాకాలం మూడు లేదా నాలుగు నెలలు ఏదైనా ఒకేస్థలంలో గడపాలని భిక్షువులను ఆదేశించాడు. ఈ వర్షావాసం ఆషాఢపౌర్ణమికి మొదలై అశ్విన లేదా కార్తీకపౌర్ణమికి ముగుస్తుంది.
6. ఇది కూడా రాకుమారుని పేరే. దేశం పేరు కాదు. అతడు యెల్లో నదికి పశ్చిమాన ఉన్న హె సి జిల్లాను పాలించాడు.
7. ఇది కాన్సు ప్రావిన్స్‌లో గ్రేట్‌వాల్‌కు వాయవ్యపు చివరన ఉంది.
8. అతని పేరు తున్ నిహ్. ఏ.డి. 401లో చనిపోయాడు.
9. దీనినిబట్టి అతడు కాన్క్వీనుండి బయలుదేరి 9 నెలలు అయినట్లు తెలుస్తుంది.
10. సైనికప్రాధాన్యతగల సరిహద్దు పట్టణం.
11. లీ అనేది చైనావారు దూరాన్ని కొలిచే కొలమానం. ఇది 1898 ఇంగ్లీషు అడుగులకు సమానం అంటారు. ఇరవై ఏడున్నర లీలు 10 ఇంగ్లీషు మైళ్లకు సమానం.
12. తున్‌హోంగ్‌కు నైరుతిలో సుమారు 50 మైళ్లదూరంలో ఉన్న మఖాయి ఎడారి.

# 12

గాంధారంనుండి దక్షిణానికి నాలుగురోజులు నడిచి మేము ఫొ–లౌ–ష (పురుషపురం=పెషావర్[1]) అనే దేశాన్ని చేరుకున్నాము. వెనకటి రోజుల్లో బుద్ధుడు తన శిష్యులతో ఈ దేశంనుండి ప్రయాణం చేస్తూ ఆనందునితో ఇలా అన్నాడు – "ఆనందా! నా పరినిర్వాణం తర్వాత కనిష్కుడనే రాజు ఈ స్థలంలో పగోడాను నిర్మిస్తాడు." తర్వాతి కాలంలో కనిష్కరాజు[2] జన్మించాడు. ఒక సందర్భంలో అతడు రాచకార్యపర్యవేక్షణకై పోతూన్నపుడు దేవరాజు శక్రుడు, అతనిలో పగోడాను నిర్మించాలనే ఆలోచనను కల్గించటానికి, గొల్లపిల్లవాని రూపం ధరించి, త్రోవ ప్రక్కన పగోడాను నిర్మిస్తూ కనిపించాడు. రాజు అతన్ని చూసి ఆగి "ఏం చేస్తున్నావని" అడిగాడు. "నేను బుద్ధునికై స్తూపాన్ని నిర్మిస్తున్నాను" అన్నాడా పిల్లవాడు. రాజు "నీవు చాలా మంచి పిల్లవాడవు" అని వెంటనే ఆ బాలుని చిన్న స్తూపం పైన గొప్ప స్తూపనిర్మాణాన్ని ఆరంభించాడు. దాని ఎత్తు 470 అడుగులు. దానిని అన్నిరకాల విలువైన సామాగ్రితో అలంకరించటం వలన, ఆ తోవనపోయే వారందరూ దివ్యమైన అందంతో వెలిగే ఆ స్తూపాన్ని, దానికి అనుబంధంగా ఉన్న మందిరసౌందర్యాన్ని చూచి ఆనందంతో ''అందంలో వీటికి సాటి ఏదీ లేదు'' అనేవారు. ''ఇది జంబూద్వీపంలోనే అత్యున్నతమైనది" అని సంప్రదాయం చెపుతుంది. రాజు స్తూపనిర్మాణాన్ని పూర్తిచేయగానే గొల్లపిల్లవాడు నిర్మించిన చిన్నస్తూపం దానినుండి బయటకు వచ్చి, పెద్దస్తూపానికి దక్షిణాన నిలిచింది. దాని ఎత్తు మూడు అడుగులు.

ఈ దేశంలో బుద్ధుని భిక్షాపాత్రకూడా ఉంది. వెనుకటిరోజుల్లో యూ–చీ రాజు గొప్పసైన్యాన్ని సమీకరించి, ఈ భిక్షాపాత్రను కొనిపోవటానికి, ఈ దేశంపై దండెత్తినాడు. దేశాన్ని లొంగదీసుకున్న తర్వాత బుద్ధధర్మంలో దృఢవిశ్వాసం ఉన్న యూచీ రాజు భిక్షాపాత్రను తీసుకొని వెళ్లిపోవాలనుకున్నాడు. అందువలన అతడు ధార్మికమైన కానుకలు అర్పించటానికి అన్ని ఏర్పాట్లనూ చేసి, పూజనీయమైన త్రిరత్నాలపట్ల తన విధులను పూర్తిచేసిన తర్వాత ఏనుగుపై అంబారీని ఏర్పాటుచేసి అందులో భిక్షాపాత్రను ఉంచాడు. పాత్రను ఉంచినవెంటనే ఏనుగు నేలపై కూలబడింది. లేచి ఒక్క అడుగుకూడా

# 16

ఇక్కడి నుండి ఆగ్నేయదిశగా సుమారు 80 యోజనాలకన్న కొంచెం తక్కువగా పయనించి మా–తియు–లొ (మధుర) ను చేరుకున్నాము. ఈ ప్రయాణంలో మేము ఒకటి తర్వాత ఒకటిగా వివిధ దేవాలయాలను[1] చూశాము. మొత్తమ్మీద వాటన్నిటిలో 10,000ల మందికన్న ఎక్కువగా భిక్షువులు ఉన్నారు. ఇక్కడ మళ్లీ మేము పొ–న (యమున) నదిని అనుసరించి నడిచాము. ఈ నది ఒడ్డున ఇరువది సంఘారామాలు ఉన్నాయి. వాటిలో మూడువేల మంది భిక్షువులు ఉన్నారు. బుద్ధుని ధర్మం ఇక్కడ పునరుద్ధరణ దశలో ఉంది. ఇసుక ఎడారికి ఆవలగల రాజ్యాలన్నీ పశ్చిమభారత రాజ్యాలుగా పిలువబడతాయి. ఈ రాజ్యాల రాజులందరూ బుద్ధుని ధర్మాన్ని దృఢంగా విశ్వసించినవారే. భిక్షువులకు ధార్మికమైన కానుకలను సమర్పించుకునేటపుడు వారు తమ తలపాగాలను తీస్తారు. వారి ఇంటివారు, రాజ్యపు మంత్రులు తరచుగా భిక్షువులను భిక్షకై తమ ప్రాసాదాలకు ఆహ్వానిస్తారు. భిక్షువులకు ఆహారాన్ని ఇచ్చిన తర్వాత, వారు కూర్చున్న పెద్దవేదికకు ఎదురుగా నేలపై చాపను పరచి, దానిపై కూర్చుంటారు. ధార్మిక కార్యక్రమాలలో రాజులు పాటించవలసిన ఈ నియమాలు బుద్ధుడు ఈ ప్రపంచంలో ఉన్నప్పటినుండి ఇప్పటివరకు సంప్రదాయంద్వారా క్రమంగా అందజేయబడుతూ వస్తున్నాయి.

దీనికి దక్షిణాన ఉన్న దేశాన్ని మధ్యదేశం అంటారు. ఈ ప్రాంతంలో వాతావరణం సమతులంగా ఉంటుంది. మంచుగాని, పొగమంచుగాని ఉండదు. ఇక్కడి ప్రజలు సుఖసమృద్ధులతో ఉన్నారు. జనాభా ఫలకాలుగాని, శిస్తుఫలకాలుగానీ లేవు. రాజభూములను సాగుచేసేవారు మాత్రమే ఉత్పత్తిలో కొంతభాగాన్ని అద్దెగా చెల్లిస్తారు. ఆ భూములను కూడా వారికి ఇష్టం ఉన్నంత కాలమే సాగుచేయవచ్చు. న్యాయపాలనలో రాజు సాధారణంగా అంగచ్ఛేదం వంటి శిక్షలను విధించడు, కాని ప్రతిదోషికి అతని నేరతీవ్రతను బట్టి డబ్బురూపంలో జరిమానా విధించబడుతుంది. మళ్లీ మళ్లీ తిరుగుబాటును రెచ్చగొట్టటం వంటి నేరాలను చేసినప్పుడు కూడా నేరస్థునికి కుడిచేయిని నరికివేయటం వంటి శిక్షలకు పరిమితమౌతారు. రాజుయొక్క ముఖ్యమైన

# 20

ఇక్కడినుండి దక్షిణానికి[1] (నిజానికి ఇక్కడ ఉత్తరం అని ఉండాలి) ఎనిమిది యోజనాలు నడిచి మేము కియు-స-లొ (కోసల) దేశాన్ని చేరుకున్నాము. దాని రాజధాని షె-వీ (శ్రావస్తి). ఈ నగరంలో కొద్దిమంది మాత్రమే ఉన్నారు. అంతా కలిసి రెండువందల కుటుంబాలు. అంతే. రాజు ప్రసేనజిత్తు పాలించిన నగరమిది. తర్వాతికాలంలో శిథిలమైన మహాప్రజాపతి[2] విహార స్థలంలోనూ, సుదత్తుని (అనాథపిండకుని) ఇంటిపునాదులమీదా, పరివర్తితుడై, నిర్వాణాన్ని పొందిన అంగుళీమాలుని దహనం చేసినచోటా స్తూపాలను నిర్మించారు. ఇవన్నీ నగరం మధ్యలోనే ఉన్నాయి. (బుద్ధుని ధర్మాన్ని) నమ్మని బ్రాహ్మణులు అసూయతో ఈ వివిధ కట్టడాలను కూల్చాలనుకున్నారు కాని వారు ఆ ప్రయత్నం చేయగానే ఆకాశంలో ఉరుములురిమి, మెరుపులు మెరిసేసరికి, ఆ పని చేయలేకపోయారు. దక్షిణద్వారం గుండా నగరంనుండి బయటకు వచ్చి, రోడ్డుమీద పన్నెండువందల పేస్‌ల దూరం పోయి, పశ్చిమంవైపున సుదత్తుడు నిర్మించిన (జేతవన) విహారాన్ని చేరుకున్నాము. దీని ద్వారం తూర్పువైపున ఉంది. ఆ ద్వారానికి ముందర రెండు ప్రక్కలా గదులు ఉన్నాయి. వాని ఎదుట రెండు రాతిస్తంభాలు ఉన్నాయి. ఎడమప్రక్క స్తంభంపై చక్రము, కుడిప్రక్క స్తంభంపై ఎద్దు ఉన్నాయి. చెరువుల్లోని నిర్మలమైన జలాలు, విలాసవంతమైన వనాలు, పలురంగులకు చెందిన పుష్పాలూ అన్ని కలిసి జేతవన దృశ్యాన్ని ఆవిష్కరించాయి.

బుద్ధుడు తన తల్లికి ధర్మాన్ని బోధించటానికి స్వర్గానికి వెళ్ళినపుడు, ఆ 90 దినాల అతని ఎడబాటులో, అతన్ని మళ్ళీ చూడాలని కోరుకున్న రాజు ప్రసేనజిత్తు గోశిరశ్చందనపు కర్రతో అతని విగ్రహాన్ని చెక్కించి, సాధారణంగా బుద్ధుడు కూర్చుండే ఆసనంలో ఉంచాడు. బుద్ధుడు తిరిగివచ్చి విహారంలో ప్రవేశించగానే, ఆ విగ్రహం లేచి అతన్ని కలుసుకోవటానికి ఎదురుపోయింది. అప్పుడు బుద్ధుడు 'నీవు నీ ఆసనానికి తిరిగిపోవాలని నేను కోరుతున్నాను. నా నిర్వాణం తర్వాత నా విగ్రహాలు చెక్కాలనుకునేవారందరికీ నీవు నమూనాగా ఉపకరిస్తావు' అన్నాడు. అప్పుడు వెంటనే

# 30

పాతపట్టణంగుండా క్రొత్తనగరంవైపు తిరిగివస్తూ ఉత్తరానికి 300 పేస్‌ల[1] దూరం పోగా మేము రోడ్డుకు పశ్చిమంగా ఉన్న వేణువన కలందక విహారాన్ని చేరుకున్నాము. ఈ విహారం ఇప్పటికీ ఉపయోగంలో ఉంది. భిక్షుసమూహం దానిని ఊడుస్తూ, నీళ్లు చల్లుతూ ఉంది. దీనికి రెండు మూడు లీలు ఉత్తరంగా చనిపోయినవారిని సమాధి చేసే శ్మశానం (షి–మొ–షె–న) ఉంది. దక్షిణపుకొండ అంచున నడుస్తూ పశ్చిమానికి 300 పేస్‌లు పోగా పీపలగుహ అనబడే గుహ ఒకటి ఉంది. మధ్యాహ్నభోజనం తర్వాత బుద్ధుడు దానిలో గాఢమైన ధ్యానంలో నిమగ్నమయ్యేవాడు. ఇంకా పశ్చిమానికి అయిదు లేదా ఆరులీల దూరం పోగా, పర్వతంయొక్క ఉత్తరపునీడలో ఒక రాతిగుహ ఉంది. దీనిని ఛే–తి (సప్తపర్ణి[2]) అంటారు. బుద్ధుని పరినిర్వాణం తర్వాత అయిదువందల అర్హతులు సమావేశమై పవిత్రగ్రంథాలను నిర్ణయించింది ఇక్కడే. ఆ పుస్తకాల పఠనం జరుతున్న సమయంలో మూడు ఆసనాలను ప్రత్యేకంగా తయారుచేయించి, అలంకరించి అక్కడ ఖాళీగా ఉంచారు. (మధ్యలో ఉన్నదానిని బుద్ధునికి) కుడివైపున ఉన్నదానిని సారిపుత్రునికి, ఎడమవైపున ఉన్నదానిని మౌద్గల్యాయనునికి వదిలారు. పరిషత్తులో 500 భిక్షువులకు ఇంకా ఒకరు తక్కువగా ఉన్నారు. మహాకాశ్యపుడు ఆసనాన్ని అధిష్ఠిస్తుండగా, ఆనందుడు లోపలికి ప్రవేశించటానికి అనుమతిలేక అక్కడే నిలబడ్డాడు. ఈ స్థలంలో వారు ఒక స్తూపాన్ని నిర్మించారు. అది ఇప్పటికీ ఉంది.

పర్వతపు అంచున ఇంకా ముందుకుపోయి, అనేకమంది అర్హతులు ధ్యానం కోసం నిర్మించుకున్న రాతిగుహలను చూశాము. పాతనగరాన్ని వదలి మేము ఈశాన్యంగా మూడులీల దూరం నడిచి దేవదత్తుని రాతిగుహను చేరుకున్నాము. అక్కడికి యాభై పేస్‌ల దూరంలో పెద్ద చతురస్రపు నల్లరాయి ఉంది. కొన్నాళ్లక్రితం ఒక భిక్షువు అనిత్య, దుఃఖ, అనాత్మలను, వర్తమానజీవితం నిరర్థకతను ధ్యానిస్తూ, ఈ బండమీదే అటూ, ఇటూ నడిచాడు. ఒక అసాధారణ మానసికస్థితికి చేరుకొని అతడు తన కత్తిని తీసి, తనను తాను చంపుకోవాలనుకొన్నాడు. కాని 'లోకపూజ్యుడు భిక్షువులకు విధించిన నియమాలలో ఆత్మహత్యను నిషేధించాడు' అని గుర్తుకు వచ్చింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Fa+Hien+Bharatadesa+Yatra+Revised**

* * *